# పరీక్ష పోయింది

పి. శ్రీనివాసరావు

(మధ్యతరగతి కుటుంబం. పుదయం తొమ్మిది గంటలు. నరసింహం ఆరాటంతో పచార్లు చేస్తుంటాడు. వయస్సు నలభై పైనే వుండవచ్చు.)

నర: ఒక్కక్షణం యింటిపట్టున వుండడు. వాడికీయింట్లో అసలు కాలు నిలవదు. కాఫీ తాగాడు, పుడాయించాడు. తల్లిలేని బిడ్డగదా అని మమకారంతో చూస్తుంటే అదుపాజ్ఞలు లేకుండా పోతున్నాయ్ వీడికి. ఎలా దోవన బెట్టాలో తోచకుండావుంది.

(ఈస్వగతం చివరిదశలో కుడివేపునుంచి ముసలాయన ప్రవేశిస్తాడు. అరవై ఏళ్ళు దాటినా మందగించని చూపు, పటుత్వం తగ్గని శరీరం. అతను నరసింహానికి తండ్రి)

తం: ఎవర్ని నాయనా దోవనబెట్టడం? పొద్దుటే ఎవర్నో విసుక్కుంటున్నావ్? (అంటూ కుర్చీలో ఆసీనుడవుతాడు.)

నర: ఇంకెవరు? నీ గారాబు మనుమడు సుందరం!

తం: వాడిప్పుడేంచేశాడని, అయితే?

నర: ఏముంది? తొమ్మిదయిందో లేదో, అప్పుడే వూరువాళ్ళని పరామర్శించేందుకు బయల్దేరాడు. ఇంట్లో వున్నంతసేపూ వాడికి ముళ్ళ మీదున్నట్టే ...

తం: ఏదో చిన్నతనం! ఐనా వాడు ఇంట్లోనే కూచుని చేయవలసిన రాచకార్యాలేమున్నయ్ గనక?

నర: ప్రతిదానికీ నువ్వు వాణ్ణి వెనకేసుకొస్తున్నావ్ నాన్నా — అందుకే సుందరానికి నేనంటే లక్ష్యం వున్నట్టు తోచదు. కుర్రవేషాలు వాడింకెప్పుడు మానాడు? బాధ్యతలెప్పుడు తెలుసుకుంటాడు?

తం: ఐనదానికీ, కానిదానికీ నువ్వు హైరాను పడకు. ఏదో తల్లిలేని పసివాడు. ఇప్పుడే వాడినెత్తిన బాధ్యతలెందుకు? ఆకాలం యింకా ముందున్నదిలే!

నర: ఆ ... ఇప్పుడు నేర్చుకోనివాడు ముందుకేం నేర్చుకుంటాడు? ఏగుణాలైనా చిన్నతనానే పట్టుబడాలి ... ఐనా నాన్నా, వాణ్ణి నువ్వు అంత గారాబం చెయ్యకు.

తం: అక్కడికి నువ్వేమీ చేయనట్టు! (మందహాసం చేస్తాడు)

నర: (తడబాటుతో) అబ్బే ... అదిగాదు ... నేననడం ... (అంటూ వుండగా సుందరం స్నేహితుడు మురళి వస్తాడు హడావిడిగా).

మురళి: ఇవ్వాళ పేపరింకా రాలేదండీ?

నర: (తండ్రివేసిన యిరుకు ప్రశ్ననుంచి విముక్తితో) రాలేదు బాబూ! ఏమైనా విశేషం వుందా?

మురళి: ఇవ్వాళ మా రిజల్ట్స్ వస్తాయటండీ? మీతో సుందరం చెప్పలేదా?

నర: (ఆతృతతో) రిజల్ట్స్ వస్తాయా? నాతో చెప్పాడుగాదేం? ... చూశావా నాన్నా!

తండ్రి: ఏదో మర్చిపోయి వుంటాడులేరా!

నర: మరుపేం గాదు! ఒట్టి అశ్రద్ధ! (మురళితో) కూర్చో బాబూ — కాఫీ తాగి పుదయాన్నే ఎక్కడికో వెళ్ళాడు. ఈసమయం తెలిస్తే తిరిగి రాడూ?

ము: నేను మళ్ళీ వస్తాలెండి. సుందరం వస్తే నే వచ్చానని చెప్పండి — (అని వెళ్ళి పోబోతుండగా 'పేపర్' అంటూ బైటనుంచి దినపత్రికని యింట్లోకి గిరాటేస్తాడు పేపరు బోయ్—మురళి వుత్సాహంతో దాన్నందుకుని సుందరం నుంచి మాకు యీరోజు మంచి పార్టీ వుందన్నమాటే!

నర: దానికేం, తప్పకుండాను.

తం: (లేస్తూ) ఫలితాలు వచ్చాయా బాబూ! (ఒకసారే గబగబ అంటారు యిద్దరూ)

మురళి: సంభ్రమంతో పేపరు విప్పుతాడు — మధ్యపుట చూసి, "ఇవిగో వచ్చాయండోయ్! మీవాడి నంబరు గుర్తుందా?" (అంటాడు హుషారుగా — )

నర: మావాడి నంబరా? ... ఏదీ? ... ఆ ... నాలుగువేల మూడువందల ... వుహు ... చూస్తునుండు. ఎక్కడో వ్రాసుకున్నజ్ఞాపకం (వెదికేందుకు వుద్యుక్తుడవుతాడు.) —

ము: ఎందుకండీ, నాదగ్గరకూడా వుందాలి. (తన జేబులోంచి చిన్న నోట్‌బుక్ తీస్తాడు. నరసింహం, అతనితండ్రివుత్కంఠతో చూస్తుంటారు. మురళి చకచక పుటల్ని తిరగేస్తాడు. మళ్ళీ ఏదో అనుమానంతో నంబర్లని పునః పరిశీలనచేస్తాడు. అతడి ముఖంలో సంతోషం ఆశ్చర్యం, విచారం, ఒకదాన్నొకటి తరుముకొస్తాయి. పెద్దలిద్దరూ అతన్నే పరిశీలిస్తు, ముఖ కవళిక మార్పుల్ని గమనిస్తుంటారు)

నర: ఇంతసేపు చూశావేం మురళీ?

ము: (గాభరాగా) ఆ ... ఆ ... చూస్తున్నానండి.. చూస్తున్నా ...

తం: ఆదేమిటి నాయనా! సుందరం ప్యాసయినాడన్న ఒక్కముక్క చెప్పడానికింత ఆలస్యమెందుకు ?

ము: (ఏమీ చెప్పలేక , గుటకలు మింగుతాడు సంకోచంతో ...)

నర: (అనుమానంతో) సంకోచమెందుకు బాబూ! శుభవార్తో, కాదో త్వరగా తేల్చు, మమ్మల్ని బాధపెట్టక!

(తాతగారు యింకా ఆతురతతోనే మురళిని, తన కొడుకుని పరకాయిస్తుంటాడు.)

మురళి: నే ప్యాసయానండి. మీవాడి నంబరు... మరి ... (నసుగుతాడు)

నర: కనపడ్డంలేదు — అంతేనా?

ము: నేనేమన్నా ... నంబరు ... తప్పు వ్రాసుకున్నానేమో ...

తండ్రి: (నరసింహాన్నుద్దేశించి) నీదగ్గర ఆనంబరుందేమో త్వరగా చూడు ... నా గుండెలు గుబగుబలాడుతున్నయ్.

(నరసింహమూర్తి సగం నిస్పృహతో తన జేబులు వెతుకుతాడు. చివరికి డైరీ తెరిచి కొడుకు నంబరు తీస్తాడు.)

నర: ఇదిగో — నాలుగువేల మూడు వందల యాభయ్ ఏడు ... అదేనా మురళీ!

తండ్రి: మా అబ్బాయినంబరు అదేనా నాయనా?

మురళి: (తప్పదన్నట్టు) అదే ... నండీ!

నర: ఏదీ ఆ పేపరిలాతే ... నాకళ్ళతో ఒక్కసారి చూడనీ—(మురళి అందిస్తాడు... ఆనంబరు లేదని నిర్ధారణ చేసుకుని పేపరు గిరాటేసి, ఖిన్నుడై కుర్చీలో కుప్పగా కూలబడతాడు. )

తండ్రి: అయితే మన సుందరం పరీక్ష పోయినట్టేనా ?

నర : (నూతిలోంచిలా) ఆఁ . . . అంతే! . ..

తండ్రి : అయ్యో, భగవంతుడా! ( రెండు చేతులోనూ తలపట్టుకుంటాడు. తండ్రీకొడుకులిద్దరూ విచారంలో మునిగివుండగా మురళి సవ్వడి లేకుండా జారుకుంటాడు)

నర : (కొన్ని క్షణాలపిదప తలయెత్తి) వీడి వృద్ధిమీదే ఆశలన్నీ పెట్టి బ్రతుకుని యీడ్చుకుని వస్తున్నాను, భార్య పోయిన దుఃఖాన్ని మరిచి. .

తండ్రి :( తనబాధని దిగమింగుకుని) అంతలోనే కుంగిపోతా వెందుకురా! ఇప్పుడు చేయి జారిపోయిందేమీ లేదు.

నర : మనుమడిమీద మమకారంతో అల్లా అంటున్నావ్ నాన్నా! నా వేదన సికర్థమయ్యేది గాదు.

తండ్రి : అంతా అర్థం చేసుకోగలను తండ్రీ! వాడుమాత్రం తనకర్తవ్యాన్ని పాటించలేదంటావా ? అదృష్టం చిన్నచూపుచూస్తే యింతే!

నర . (విసురుగాలేచి) అదృష్టమనేది మనచేతుల్లోనేవుంది. ఎక్కణ్ణుంచోరాదు! (వుద్వేగంతో పచార్లుచేసి, మళ్లీ కుర్చీలోకి జేర్తాడు) వీడు తప్పక ప్యాసవుతాడని, స్కాలర్ షిప్ సంపాదించి పెద్దచదువులు చదువుతాడనీ, వుప్పొంగిపోయాను. వాడు ప్రయోజకుడవుతే, తనులేని కొరత తీరిందని వాడి తల్లి ఆత్మ సంతోషించేది . . . కానీ . . ప్చ్ . . మిగిలేది దుఃఖమే. —

తండ్రి: ఆవేదనలకులోనైతే, మిగిలేది దుఃఖమే! ఏంలాభం ? వాడుమటుకు ప్రయత్నలోపం చేశాడు గనుకనా ? భగవదేచ్ఛ జరిగి తీరవలసిందే!

నర : నా మనసు యిప్పుడేం బాగులేదు— కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుంది నాన్నా!

తండ్రి : అల్లాగే — ఈ కలవరం నాకూ దడ యెక్కువైంది. నువ్వుమటుకు అనవసరంగా కలతపడకు . . .

నర : కలతా ? . . . వాణ్ణి రానీ!

తండ్రి : అదిగో, ఆ తామసమేవద్దు. వాడా పసివాడు. . తొందరపడి ఏమీ అనకు . . . లేత మనసులు యిట్టే గాయపడ్తాయి. నేవెళ్తానిక. . . (లేచి వెళ్తూ, దార్వంవద్ద ఆగి, "నే చెప్పింది మరిచిపోయేవ్!" అని హెచ్చరించి, నిష్క్రమిస్తాడు.)

(నరసింహమూర్తి చిరాకుతో అటుయిటు అడుగులు వేస్తుంటాడు. పేపరుతీసి, ఓక్షణం నంబర్లుచూసి, విసిరివేస్తాడు అంటరాని వస్తువులా —

ఇంతలో జంకుతూ, బెరుకుగా సుందరం వస్తాడు. ముఖంలో దైన్యం, భయం ముప్పిరిగొని వుంటాయి. పరీక్షపోయిందని తండ్రి తెలుసుకున్నాడని అతడి వాలకంబట్టి గ్రహించి, యీ తుఫానుని యెదుర్కోవాలని హడలిపోతుంటాడు. వయసు 15—16 నడుమ, బక్కపలుచగా వుంటాడు.

నరసింహమూర్తి సుందరాన్ని చూస్తాడు. తన పచార్లు హటాత్తుగా ఆపుతాడు. అణుచుకుంటున్న ఆగ్రహం వుద్వేత్తుగాలేచి ముఖంలో మూర్తీభవించి, మాటల్లో పొంగుతుంది.)

నర : వచ్చావా దొరా!

సుం : (మౌనంగా నీళ్ళునములుతూ నిలుచుంటాడు. ఒకసారి తండ్రివంకచూసి భయంతో తల దించేసుకుంటాడు.)

నర : ఏం, పలకవేం . . . ? అవునులే . . ఎందుకు మాట్లాడతావ్. , . . చల్లగా పరీక్షతప్పి . . . ఫస్టుగా స్కూల్ఫైనల్ ప్యాసయి ఏదో వెలగబెడ్తాననుకున్నాను. నువ్వాడింది ఆటగా వుండనిచ్చినందుకు యిలా తయారయ్యావ్

సుం : అదికాదు . . . నాన్నా!

నర : ఏమిటికాదు . . .నా ముఖం ?

సుం : నేను . . పరీక్షల్లో . . బాగారాశాను నాన్నా! తప్పక . . ప్యాసవు. . .తానని. . .

నర : తప్పింది వాలక అబద్ధాలెందుకురా!

సుం : నిజం నాన్నా . . ప్యాసవుతాననే . . అనుకున్నాను.

నర : అనుకున్నావటు! మహా . . . అనుకున్నావ్. ఇప్పుడయిందేమిటి మరి ? ఏం ?

సుం : (ఫ్రెండ్స్, మేష్టర్లు అందరూ నన్ను మెచ్చుకునేవాళ్లు . . .

నర : ఒరేయ్ చూడు! ఈ కబుర్లతో నన్ను మభ్యపెట్టకు. . మేష్టర్లు మెచ్చుకున్నారేం? నువ్వు, నీ నిర్వాకమూనూ —

సుం : పేపర్లో . . అచ్చు . . తప్పు. .మయినా . .

నర: (ఆవేశంతో) నీ మాటలు వింటూంటే ఒళ్లు మండుకొస్తుంది. శుద్ధ అప్రయోజకుడివి పుట్టావ్ . . .

సుం: (పరీక్షపోయిందని కుమిలిపోతున్నది చాలక, యీ నిందావాక్యాలు భరించలేక బయటకు విసురుగా నడుస్తాడు, ఏదో నిర్ణయానికి కొచ్చినట్టు)

నర : ఎక్కడికిమళ్లీ! వినిపించుకోవేం! . . . . ఆగరా! (అతనుఅనుసరించకముందే సుందరం వెళ్లిపోతాడు వడి — ఇంతలో తెర..)

• • •

(తెర లేచేసరికి అదేదృశ్యం — నరసింహమూర్తి, అతని తండ్రి దీనంగా కూర్చుని వుంటారు.)

నర : పాపిష్టి కోపంకొద్దీ వాణ్ని ఏమేమో అన్నాను వాడిదసలే సున్నితమైన మనసు . . తల్లికిలాగే —

తం : తల్లేవుంటే వాడికీ గ్రహచారమెందుకూ ? పల్లెత్తుమాట పడనిచ్చేదా బిడ్డని ?

నర : కర్కోటకుడినై పసిమనసును గాయపరిచాను. ఎక్కడ తిరుగుతున్నాడో . . ఏం తిన్నాడో . . . (దుఃఖంతో ముఖం కప్పుకుంటాడు.)

తం: పసివెధవ, వాణ్నేమీ అనవద్దురా అని చెప్పిచెప్పి వెళ్లానుగదా— వెధవ పరీక్ష.... ఇప్పుడుగాకపోతే మరోసారి ప్యాసవడూ?

నర: నిజమే! పరీక్ష గురించే ఇంత రాద్ధాంతం జరిగింది. నాకేమీ తోచడంలేదు నాన్నా.... అఘాయిత్య మేమీ చెయ్యడుగదా?

తం: ఏం జరుగనుందో యెలాచెప్పగలం నాయనా? ధైర్యం చిక్కబట్టుకోవాలి యిప్పుడే!.... ఇంతకూ, పోలీసులకు రిపోర్టిచ్చావా?

నర: ఆ! ఇచ్చాను.... ఇచ్చామని చేతులు ముడుచుకు కూర్చోలేంగదా? ఈ మనోవైకల్యంలో కర్తవ్యం గోచరించడంలేదు.... ఒక్క గానొక్కడు.... అది వెళ్ళిపోయిన దగ్గర్నుంచి... వాణ్ణి చూసుకుని బ్రతుకుతున్నాను.

తం: అవును నాయనా, అవును. ఇంటికి దీపంలా, మన మునలి జీవితాలకి ఆశ్రయంగా వుంటూ వచ్చాడు.... ఆ దీపాన్ని మనం నిలబెట్టుకోవాలి... అందుకే కర్తవ్యలోపం చేయకు....

నర: ఇంకా యేం చేయను నాన్నా....?

తం: పోలీసులు వాడి జాడ కనుక్కుంటారని నమ్మకమేమిటి? పేపర్లలోకూడా వేయిస్తే?

నర: వూ.... అదీ చేద్దాం.... కానీ, అది ఆలస్యంగా జరిగే పని.... పోలీసుల కృషి త్వరగా జరగ్గలదు.... ఎందుకో నాకు భయంగా వుంది... అసలే యీరోజుల్లో విద్యార్థుల ఆత్మహత్య లెక్కువయాయట, యీ పరీక్షల మూలంగా —

తం: (దెబ్బతిన్నవాడిలా అదిరిపడి) రామ....రామ! అలాంటిది సంభవించగూడదు.... సంభవించదు....(గొణుగుతూ తన ఆత్మని తృప్తిపర్చుకుంటాడు.)

[మిగతా 49 పేజీలో]




# పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయులేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు. వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము. వి. పి. గా పంపగలము. వి. పి.చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (A. W. 13) Jullunder City.

# పరీక్ష పోయింది

[35 వ పేజీ తరువాయి]

నర: ఎందుకైనా మంచిది. పోలీసులనో మాటు హెచ్చరించి వస్తాను.... సుందరం ఆచూకీ ఏమైనా తెలిసిందేమో.... (అతను లేవ బోతుండగా కుడివేపు తలుపు తట్టిన శబ్దం).

తం: ఎవరూ?

నర: ఏం కావాలి? (ఒకేసారి అంటారు)

ఆవలి కంఠం: నరసింహమూర్తిగారికి పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ కబురు వచ్చిందంటే!

తం: వెళ్లరా వెళ్లు.... సుందరం కబురై వుంటాలి తప్పక.

నర: ఇదో వెళ్తున్నా.... (హడావుడిగా ఉత్తరీయం భుజాన వేసుకుని పరుగులాంటి నడకగా వెళ్తాడు.)

తం. (కాళ్లు నిలువక అటు యిటు తిరుగుతూ) శ్రీహరీ! మా సుందరానికి ఏ విపత్తు రాకుండా కాపాడు స్వామీ! మా జీవితాలకి వెలుగు వాడే! వాడు లేకుంటె, ఎవర్ని చూసుకుని బతికేది.....? శ్రీహరీ? ఆర్తత్రాణ పరాయణా.... రక్షించే భారం నీదే తండ్రీ! (ఒక్కొక్కమాటనీ దీనంగా ఉచ్చరిస్తుంటాడు ఆ పిదప కొన్ని క్షణాల నిశ్శబ్దం.)

ఇంతలో నరసింహమూర్తి మరలివస్తాడు, మూర్తీభవించిన దుఃఖంలా.. ముఖంనిండా వ్యాపించి వుంటుంది బాధతో.)

తం: సుందరం సురక్షితమేగదా నాయనా? వాడి జాడేమైనా తెలిసిందా?

నర: (కుర్చీలో కూలి కొన్ని క్షణాలు మాట్లాడడు.)

తం: (దగ్గరకు వచ్చి కొడుకుని కదుపుతూ) ఏ సంగతీ చెప్పవేంరా? నీ వైఖరి చూస్తుంటే ఏదో అవాంతరం....(ఆగిపోతాడు టక్కున)

నర. ఏం చెప్పను? మనం అనుకున్న పనే చేశాడు.

తం: ఆ.... ఆ.... (నేలమీద కుప్పగా కూలి పోతాడు)

నర: (తండ్రి అవస్థ చూసి తెప్పరిల్లి) సుందరం ప్రాణానికేం భయంలేదు నాన్నా! వెంట్రుక వాసిలో గండం తప్పింది ఇంతకూ —

తం: అమ్మయ్యా! చాలు.... ఆ మాటచాలు.... (అతి ప్రయత్నంతో లేస్తాడు) బ్రతికి వున్నాడు గదా.... అదే పదివేలు. శ్రీహరీ! నీ దయ అపారం.... కరుణామూర్తివి (అని చేతులు జోడించుతాడు దైవాన్నుద్దేశించి) ఐతే ఏం జరిగిందేమిటి?

నర: ఏముందీ? రిజల్ట్సు తెలిశాక పరీక్షల్లో తప్పిన కుర్రాళ్లు హుసేన్‌సాగర్‌కి తమ ప్రాణాలర్పిస్తారేమోనన్న శంకతో ఆ ప్రాంతములో పోలీసు కాపలా యేర్పాటు చేశారు. వాళ్ల పుణ్యమా అని సుందరాన్ని హుసేన్ సాగర్‌లోంచి ప్రాణాలతో వెలికి తీశారు వెంటనే.

తం: ఎంత అఘాయిత్యం! సుందరం ఆత్మహత్యకి పూనుకున్నాడా ఐతే?

నర: అంతే ఐ వుండాలి.... ఆవెంటనే వాణ్ణి క్షణాల్లో కె. ఇ. యం. హాస్పిటల్‌లో చేర్చారు. ఇప్పుడే స్పృహలోంచి తేరుకుంటు న్నాడట!

తం: మన బాబు మనకి దక్కేడన్నమాట! ఐతే పద.... ఆస్పత్రికి వెళ్దాం!

నర: పదండి వెళ్దాం!

(ఇద్దరూ ఉత్తరీయాలు వేసుకుని, చెప్పులు తొడిగి బయల్దేరుతుంటారు. ఇంతలో "అన్నాయ్యా" అని కేక!)

నర : మన వేణులాగున్నదే!

తం : వేణా ?

(వేణు ప్రవేశిస్తాడు హేండ్‌బేగుతో —ఆత్మ విశ్వాసం, సంస్కారం కలవాడిలా కన్పిస్తాడు.)

వె : ఎక్కడికో ప్రయాణమవుతున్నారే ?

నర : ఇదే రావడమా ? కూర్చోమని కుర్చీ చూపిస్తాడు).

వే :(బేగు బల్లమీదవుంచి నిలుచునే) రావడమైతే వుదయాన్నే అనుకో. ఏదో పనులుమూలంగా తెరిక చిక్కలేదు. ఐతే ఏమిటి ఇలా హడావుడిగా వున్నారు ? పైగా ఎక్కడికో హడావిడిగా బయల్దేరుతున్నారు — ఏమిటి విశేషం ?

(నరసింహమూర్తి, అతని తండ్రి, ఒకరి నొకరు సాభిప్రాయంగా చూసుకుంటారు.)

ఎవరూ మాట్లాడరేం? ఏంజరిగిందిపెదనాన్నా! నువ్వన్నాచెప్పు . (నరసింహమూర్తి వేదనతో తలవంచుకుంటాడు, జరిగిన ప్రమాదానికి తనె కారకుడన్నట్టు)

తం : ఏంచెప్పేది వేణూ! మా సుందరం యీ రోజున యెంతఖంగారెత్తించాడనీ —

వే : ఏంచేశాడేమిటి ?

తం : పరీక్ష పోయినందుకు వాళ్లనాన్న కోప్పడి నంతమాత్రాన, రోషంతో హుసేన్‌సాగర్‌లో ప్రాణాలు తీసుకుందికి ప్రయత్నం చేశాడు. పోలీసులు పుణ్యాన చావు తప్పింది — ఇప్పుడు కె. ఇ. ఎం. ఆస్పత్రిలో వున్నాడు.

వే : ఆత్మహత్యా ? ఈమాత్రానికే ?

నర : (అందుకని) వాడివేం తప్పులేదు వేణూ! ఆ అర్భకుడు పరీక్ష తప్పాడని కోపావేశంలో తిట్టేశాను. అంతే — తలతీసినట్లనుకు న్నాడు గావును. ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధపడ్డాడు.

వేణు :(నవ్వుతూ) ఎంత వెర్రివాళ్లు! నిజంగా మీఅంత వెర్రివాళ్లెవరూ వుండరు!

నర : (అర్థంగాక) వెర్రివాణ్ణా! కాదు. రాతి గుండెవాణ్ణి — ఒక లేతహృదయాన్ని బాధ పెట్టాను. అల్పవిషయానికి —

వేణు : అదే, మీవెర్రితనం! ఇందులో తప్పెవరిదీ లేదు. అర్థంలేని ఆదుర్దావల్ల జరిగిన లోపం తప్పితే —

తండ్రి : అదేం వేణూ! లోపమేమిటి ?

వేణు : చెబుతా! ముందు ఒక ప్రశ్నకి జవాబు చెప్పన్నయ్యా! నువ్వు రిజల్ట్సు సరిగా చూశావా ?

నర : అదిగో ఆపేపరు నువ్వేచూడు పోనీ! (పేపరందిస్తూ) సుందరం ఫెయిలయ్యాడు గనుక నంబరులేదు.

వేణు . నంబరులేనిది నిజం. ఫెయిలయింది అసత్యం.

తం : ఏవో పొడుపుకథల్లా వున్నాయి నీమాటలు అంతుబట్టకుండా ? కాస్త విడమర్చి చెప్పు బాబూ! (అదీ అన్నట్టు నరసింహం తల ఆడిస్తాడు.)

వేణు : రైట్! అలాగే — . . వయిచేసి యీ నంబరు అడుగున ఏమిరాసివుందో వినండి. (చదువుతాడు.) "......" అంటె ఎస్. ఎస్. ఎల్. సి. రిజిస్ట్రారు కాలంలో రాసిన యీ క్రిందినంబరు విద్యార్థుల పరీక్షా ఫలితాలు అర్హుల ప్రకటించబడుతాయని దానర్థం — సుందరం నంబరు కూడా అందులో వుంది చూడు.

నర : (ఆత్రంగా చూసి, నిట్టూర్చి) ఎంత పనైందే! ఎంత పొరపాటు.

తండ్రి : (ఆనందంతో) నాకు చెప్పలేదు సుమా, సుందరం అసలేమైనవాడు. పరీక్షల్లో తప్పడు!

నర : నేకోప్పడుతూంటె వాడు నోరువిప్పాడు కూడా — తాను పరీక్షల్లో బాగా వ్రాశానని, మిమ్మల్నందరికి తనమీద నమ్మకముంచమని . . నా వెర్రికోపంలో వినిపించలేదు.

వేణు : ఎంతలో ఎంత అవాంతరం జరిగింది! . . గుడ్! ఇప్పటికైనా మించిపోయిందేమీలేదు. పదండి ఆస్పత్రికి వెళ్దాం. .

నర : (నిస్పృహతో) వాడి ముఖం'వెట్టుకుని చూడను ? (దిగులుగా, లేవడు) —

తం : ఫరవాలేదులే నాయనా — పసివాళ్ల మన సులు అద్దంలా నిర్మలంగా వుంటాయి.వెళ్దాం పద.

వేణు : అవునన్నయ్యా. . ఇంతదానికే నిస్పృహ పడకు — నిబ్బరంగా వుండాలి యిలాంటి సందర్భాల్లోనే — నడు . .

నర : సరే, పదండి. .(అంటూ లేస్తాడు.)

—ముగ్గురూ కుడిద్వారం వమీపిస్తుంటే

తెర—

✱